ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 05.10.2023 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహాయంతో ఎన్నికలకు ముందు ఆన్ లైన్ లావాదేవీలపై నిఘా ఉంచడంపై ఆర్.బీ.ఐ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీలకు అవగాహన కల్పించినట్టు - ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు.
2. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు రేపు ఉదయం రంగారెడ్డి జిల్లా రావిర్యాల ZPH పాఠశాలలో విద్యార్థులకు సీ.ఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తారు.
3. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో ప్రధానమంత్రి విఫలమయ్యారని – ఐ.టీ, పురపాలక శాఖ మంత్రి తారక రామారావు విమర్శించారు.
4. సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా బోనస్ ను దసరా కానుకగా ఈనెల 16న చెల్లిస్తారు.
5. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జూడీషియల్ రిమాండ్ ను విజయవాడ ఏసీబీ కోర్టు ఈనెల 19 వరకు పొడిగించింది.

---------------

**ECI- HYDERABAD**

ఎన్నికలకు ముందు కృత్రిమ మేధస్సు – ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహాయంతో  ఆన్ లైన్ లావాదేవీలపై నిఘా ఉంచడంపై ఆర్.బీ.ఐ, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీలకు అవగాహన కల్పించామని ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్  తెలిపారు. నగదు, వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకించి రాష్ట్ర సరిహద్దులపై చెక్ పోస్టుల వద్ద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధతపై మూడురోజుల సమీక్ష అనంతరం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు.

**......BYTE....... CEC**

నిష్పక్షపాతంగా  స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎటువంటి ఒత్తిడి లేకుండా ఎన్నికలు జరుగుతాయని CEC తెలంగాణ ప్రజలకు హామీ యిచ్చింది. సమ్మిళిత ఓటర్ల జాబితాలు, మహిళా ఓటర్ల సంఖ్య పెంపుకు అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. తెలంగాణలో తొలిసారిగా 80ఏళ్ళు పైబడిన 4 లక్షల 43వేల మంది సీనియర్ సిటీజన్లకు ఇంటినుంచే ఓటు వేసేందుకు వీలు కల్పిస్తున్నట్టు CEC తెలిపింది. అదే విధంగా 5 లక్షలకుపైగా వికలాంగ ఓటర్లు తమ ఓటును ఇంటినుంచే ఉపయోగించుకోవచ్చు లేదా వారు కావాలనుకుంటే ఓటు వేయడానికి పోలింగ్ బూత్ కు వచ్చేందుకు సౌకర్యం కల్పిస్తారు. 3 కోట్ల 17లక్షలకుపైగా ఉన్న ఓటర్ల సంఖ్యను గురించి ప్రస్తావిస్తూ.... పురుష, మహిళా ఓటర్ల నిష్పత్తిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని 23 అర్బన్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం  ఒక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఎన్నికల్లో ధన బలాన్ని అరికట్టేందుకు ప్రత్యేకించి 148 చెక్ పోస్టులపై చర్యలు తీసుకునేందుకు ఎన్ ఫోర్స్ మెంట్ ఏజెన్సీలకు కఠిన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అభ్యర్థుల నేర చరిత్ర, కొన్ని ఇతర యాప్ లను తెలుసుకోవడానికి ఉద్దేశించిన C-విజిల్, KYCని విస్తృతంగా ప్రచారం చేయాలని CEC మీడియాను కోరింది. (MSL)

---------------

**BREAKFAST:**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గంలోని రావిర్యాల జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి `అల్పహార పథకాన్ని` రేపు లాంఛనంగా ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు రేపు ఉదయం 8గంటల 40 నిమిషాలకు ఈ పథకాన్ని ప్రారంభిస్తారు. దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతారు. పాఠశాల ప్రారంభ సమయం ఉదయం 9 గంటల 30 నిమిషాలు కాగా, 8 గంటల 45 నిమిషాలకు ఈ అల్పహారాన్ని విద్యార్థులకు అందిస్తారు. దసరా సెలవుల తరువాత రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు ఈనెల 26వ తేదీ నుండి ఈ పథకాన్ని అమలుచేస్తాయి. PN

---------------

**KTR-DAIRY:**

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో ప్రధానమంత్రి విఫలమయ్యారని – ఐ.టీ, పురపాలక శాఖ మంత్రి తారక రామారావు విమర్శించారు. తెలంగాణలో మినహా ఇతర రాష్ట్రాల్లో రైతుల కష్టాలు రెట్టింపయ్యాయని మంత్రి అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాలలో దేశంలోనే అత్యాధునిక అటోమిషన్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో నిర్మించిన విజయ మెగా డెయిరీని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి తారక రామారావు ఈరోజు ప్రారంభించారు. DESK

---------------

**SINGARENI:**

సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాభాల వాటా బోనస్ రూ.711.18 కోట్లను ఈ నెల 16 వ తేదీన చెల్లించనున్నట్లు సంస్థ చైర్మన్ , ఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ తెలిపారు. గత ఏడాది సింగరేణి సాధించిన రూ.2222.46 కోట్ల రూపాయల లో 32 శాతం లాభాల బోనసు ను దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లిస్తున్నట్లు ఆయన చెప్పారు. సగటున ఒక్కో ఉద్యోగికి రూ. ఒక లక్ష 53 వేల రూపాయల వరకు లాభాల బోనస్ లభిస్తుందని ఆయన తెలిపారు. PN - SDP

---------------

**CHANDRABABU:**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజయవాడ ఏసీబీ కోర్టు జుడీషియల్ రిమాండ్ ను ఈనెల 19 వరకు పొడిగించింది. ఏసీబీ కోర్టు న్యాయమూర్తి చంద్రబాబు నాయుడు బెయిల్ పిటీషన్, సీబీఐ కస్టడీ పిటీషన్ పై విచారణను రేపటికి వాయిదా వేశారు. (డెస్క్)

---------------

**హరీష్ రావు**

స్టాఫ్ నర్స్ లను నర్సింగ్ డాక్టర్లు గా గా పేరు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. సిద్దిపేటలో మెడికల్ కాలేజీకి అనుబంధంగా నూతనంగా నిర్మించిన 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆరోగ్య మంత్రి మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాథమిక చికిత్స నుండి ప్రాణాంతక వ్యాధుల వరకు ఇకపై అన్ని వైద్య సేవలు సిద్దిపేట ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ వైద్య కళాశాలలో లభిస్తాయని హరీష్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ నిర్మించడం వల్ల కార్మికుల పిల్లలు, పేద పిల్లలు కూడా ఈరోజు డాక్టర్లుగా తయారవుతున్నారని చెప్పారు. (పీటీసీ – సిద్ధిపేట)

**......BYTE.......**

---------------

**CRICKET**

ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రేపు పాకిస్థాన్ – నెదర్లాండ్స్ మధ్య జరగనున్న ఐసీసీ ప్రపంచ కప్ 2023 మ్యాచ్ దృష్ట్యా హైదరాబాద్ నగర పోలీసులు ప్రేక్షకుల కోసం కొన్ని నిబంధనలు జారీ చేశారు. ఈ నిబంధనల ప్రకారం ప్రేక్షకులు - లాప్ టాప్ లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్ళు, కెమెరాలు, సిగరేట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, అగ్నిపెట్టె, లైటర్లు, పదునైన లోహాలు లేదా ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, నాణాలు, రైటింగ్ పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు, పెర్ఫ్యూమ్ లు, బ్యాగులు, తినుబండారాలు

తీసుకురాకూడదు. చెక్ పోస్టులు, పార్కింగ్ స్థలాలతో సహా వివిధ పాయింట్ల వద్ద మొత్తం 360 సీసీ టీవి కెమెరాలను ఏర్పాటు చేశారు. PN

---------------

**INCOMTAX**

హైదరాబాద్ లోని 14కి పైగా ప్రాంతాల్లో ఆదాయం పన్ను శాఖ - ప్రస్తుతం సోదాలు నిర్వహిస్తోంది. భారత రాష్ట్ర సమితి - బీఆర్.ఎస్ పార్టీకి చెందిన పలువురు వ్యాపారులు, రాజకీయ నాయకుల ఇళ్ళపై ఈ దాడులు జరుగుతున్నాయి. బీఆర్.ఎస్ - ఎం.ఎల్.ఏ మాగంటి గోపీనాథ్ కు సంబంధించిన ప్రదేశాల్లో సోదాలు జరుగుతున్నట్ట సమాచారం. అలాగే వ్యాపారులు ప్రసాద్, కోటేశ్వర్ రావు, రఘువీర్, వజ్రనాథ్ నివాసాల్లోనూ, కార్యాలయాల్లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. DESK

---------------

**ECI-HYDERABAD:**

Chief Election Commissioner Rajiv Kumar today said the RBI and State Level Bankers Committees have been sensitised about keeping a vigil over on-line transactions ahead of Elections with the help of Artificial Intelligence. He directed the state authorities without mincing words, to take strict action especially at check posts on the state boarders to curb illegal transport of cash and kind. He was addressing the media in Hyderabad after three-day assessment of poll preparedness in the State. ***BYTE-CEC***

The CEC assured the people of Telangana that an inducement-free election in fair and free atmosphere. He said all measures have been taken for inclusive voters' lists and increase women voter turnout. The CEC said for the first time in Telangana, over 4.43 lakh senior citizens, who are above 80 years will be allowed to vote from home. Similarly, over 5 lakh electors with disabilities can utilise their franchise from home or if they want, they will be facilitated to come to polling station to vote. Referring to the number of electors which is over 3.17 crore, he